టీసీటీజీవోఏ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీసీటీజీవోఏ) అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం నాంపల్లిలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో టీసీటీజీవోఏ నూతన కమిటీ ఎన్నికైంది. ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, ఉపాధ్యక్షులుగా మురళి మోహన్, సంపత్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ(జనరల్)గా భాస్కర్, స్పోర్ట్స్ సెక్రటరీగా రామలక్ష్మయ్య, కోశాధికారిగా ఎస్ గిరిధర్, జాయింట్ సెక్రటరీలుగా రాజు, శ్రీనివాస్ (5వ జోన్) ఎన్నికయ్యారు.

అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

రెవెన్యూ శాఖలో పదోన్నతులు కల్పించాలి : ట్రెసా

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): రెవెన్యూ శాఖలో అన్నిస్థాయిల క్యాడర్ల పదోన్నతులు కల్పించాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను ట్రెసా నేతలు కోరారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ సీఐజీగా, సర్వే సెటిల్మెంట్ కమిషనర్‌గా, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్‌ను సోమవారం ట్రెసా అధ్యక్ష, కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ విభాగాలన్నింటికీ ఒకే ఉన్నతాధికారి ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు. పదోన్నతులతోపాటు వీఆర్వోలు, వీఆర్ ఏల పెండింగ్ అంశాలపైనా దృష్టి పెట్టాలని కోరారు. వాటన్నింటినీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపుతానని నవీన్ మిట్టల్ హామీ ఇచ్చారని ట్రెసా నేతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రెసా అసోసియేట్ అధ్యక్షుడు మన్నె ప్రభాకర్, రమేశ్, నజీమ్‌ఖాన్, సైదులు, రమణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య గోపికి 'జయశంకర్' విశిష్ట పురస్కారం

- భారత జాగృతి తొలి అవార్డు
- రేపు ప్రదానం చేయనున్న కవిత

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారానికి ఆచార్య ఎన్ గోపి ఎంపికయ్యారు. సాహిత్యంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన సాహితీమూర్తులకు ఏటా భారత జాగృతి ప్రదానం చేసే తొలి అవార్డును ఎన్ గోపి అందుకోనున్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో బుధవారం జరిగే కార్యక్రమంలో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. అవార్డు కింద రూ.1,01,116 నగదుతో పాటు స్వర్ణ కంకణాన్ని బహూకరించనున్నారు. ఆచార్య ఎన్ గోపి ఇప్పటివరకు 56 పుస్తకాలు రచించగా అందులో 26 కవితా సంకలనాలు, 7 వ్యాస సంకలనాలు, 5 అనువాద గ్రంథాలు ఉన్నాయి. అన్ని భారతీయ భాషలతో పాటు జర్మన్, పర్షియన్, రష్యన్ వంటి ప్రపంచ భాషల్లోకి ఆయన రచనలు అనువాదమయ్యాయి.

మరికొంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ!

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఇంటర్, డిగ్రీ కాలేజీల్లోని మరికొంతమంది కాంట్రాక్ట్ అధ్యాపకులను త్వరలోనే క్రమబద్ధీకరించనున్నారు. ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వానికి పంపించారు. మే, జూన్‌లో 3,897 కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించగా, సరైన అర్హతలు లేనికారణంగా కొందరిని క్రమబద్ధీకరించలేదు. కొంతమంది డిస్టెన్స్‌లో డిగ్రీ పూర్తిచేయగా, ఇక్కడున్న బయటి రాష్ట్రాల స్టడీ సెంటర్లలో చదివినవారు ఉన్నారు. మంజూరైన పోస్టు సబ్జెక్టు ఒకటి ఉంటే మరో సబ్జెక్టు బోధించే అధ్యాపకులు పనిచేస్తున్నారు. డిగ్రీకాలేజీ అధ్యాపకులకు నెట్, సెట్, పీహెచ్‌డీ తప్పనిసరి కాగా, ఈ అర్హతలు లేనివారిని నియమించారు. తాజాగా వీరంతా ఈ అర్హతలను సాధించారు. దీంతో తాజాగా వీరందరి వివరాలను ఆయా శాఖల అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఆమోదిస్తే, వీరిని కూడా క్రమబద్ధీకరించే అవకాశాలున్నట్టు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

పురపాలక సంఘం, నారాయణపేట, నారాయణపేట జిల్లా

పత్రికా ప్రకటన — తేది: 19-06-2023

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ-మెప్మా మరియు పురపాలక సంఘం నారాయణపేట ఆధ్వర్యంలో నిర్వహించబడు నిరాశ్రయుల కేంద్రం నిర్వహించడానికి ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు, స్లమ్/పట్టణ సమాఖ్యలు, నెహ్రూ యువ కేంద్రాలు, సంక్షేమ సంబంధ సంస్థల వారు మున్సిపల్ కమిషనర్, పురపాలక సంఘం, మెప్మా విభాగం, నారాయణపేట గారికి కార్యాలయ పని వేళలలో తేది: 26-06-2023 లోపు దరఖాస్తు చేసుకొనగలరు.

DIPR RO No.3367-PP/CL/Advt/1/2023-24, Dt:19-06-2023 — కమిషనర్, నారాయణపేట మున్సిపాలిటీ

మక్తల్ మున్సిపాలిటీ – నారాయణపేట్ జిల్లా

1. No. 09/F/MCM/2023-24, 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన — తేది: 19-06-2023

2. పనుల సంఖ్య: 01, **3. అంచనా వ్యయం: రూ. 15.00 లక్షలు, 4. బిడ్ దాఖలుకు ప్రారంభ తేది:** 20-06-2023న ఉ॥ 11.00 గం., **5. బిడ్ల దాఖలుకు చివరి తేది:** 23-06-2023న ఉ॥ 11.00 గం., **6. బిడ్లు తెరచుట:** 23-06-2023న సా॥ 05.00 గం., **7.** తదుపరి వివరాలకు సంప్రదించండి: **8143174944**, **8.** మరియు **http://tender.eprocurement.gov.in** చూడండి.

DIPR RO.No. 3369-PP/CL/ADVT/1/2023-24, Dt: 19-06-2023 — సం/- కమిషనర్, మక్తల్ మున్సిపాలిటీ.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, ధర్మపురి పట్టణం, జగిత్యాల జిల్లా

ఆర్.సి.నెం. 108/2021 — ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన — తేది:19-06-2023

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము, ధర్మపురి దేవస్థానము ఇంజనీరింగ్ విభాగము పనుల గురించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్స్ కోరబడుచున్నవి. టెండరు ప్రకటన మరియు టెండరు వివరాలు **https://tender.telangana.gov.in**కు లాగాన్ అవ్వండి. కరెంట్ టెండర్స్ పై క్లిక్ చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము, వర్క్స్ సెలెక్ట్ చేయండి.

రెనవేషన్ కమిటీ సభ్యులు. — సం/- సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి (FAC)

DIPR RO No.3371-PP/CL/Advt/1/2023-24, Dt:19-06-2023

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం

E1/MHBD/MPLTY/EPROC-09/2023-24, తేది: 18-06-2023

1) ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు పనుల మొత్తం సంఖ్య: 19 నెం.లు., **2) పనుల రకం:** సివిల్ పనులు & TKHH, వైకుంఠ ధామాలు. **3) బిడ్ ప్రారంభ & ముగింపు తేది:** 18-06-2023 (ఉ॥ 10.00 గం.) నుండి 24-06-2023 (సా॥ 5.00 గం.). **4)** ధర బిడ్ తెరచు తేది: 18-06-2023 (సా॥ 05.10 గం.). **పూర్తి మొత్తం: రూ. 230.22 లక్షలు. సంప్రదించు పేరు & చిరునామా:** M.A.E. (9849302581) మరియు **http://tender.telangana.gov.in.**

DIPR RO.No. 3366-PP/CL/ADVT/1/2023-24, Dt: 19-06-2023 — సం/- కమిషనర్, మహబూబాబాద్ మున్సిపాలిటీ.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి జిల్లా.

ఇ-మెయిల్: ramagundam.corporation@gmail.com

టెండరు ప్రకటన

1) NIT No.: Tender Notice No. 10/EE/GF&CDP/RMC/2023. **పని పేరు:** RMCలో వివిధ డివిజన్లలో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయుట మరియు బక్రీడ్ పండుగకు సంబంధించిన ఇతర పనులు (12 నెం.ల పనులు). **అంచనా వ్యయం (రూ. లక్షలలో): రూ. 43.48 లక్షలు. టెండరు ప్రాసెస్ షెడ్యూల్:** 1. బిడ్ దాఖలుకు ప్రారంభ తేది: 19-06-2023. 2. బిడ్ దాఖలుకు ముగింపు తేది మరియు సమయం: 23-06-2023న మ॥ 3.00 గం. 3. ధర బిడ్ తెరచుట: 23-06-2023న సా॥ 4.00 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్: **https://tender.telangana.gov.in**లో చూడవచ్చును.

DIPR RO.No. 3360-PP/CL/ADVT/1/2023-24, Dt: 19-06-2023 — సం/- కమిషనర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్.

పురపాలక సంఘం, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా

No.E1/SRCL/e-proc.09/2023-24 — ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు — తేది: 17-06-2023

పురపాలక సంఘం, సిరిసిల్ల కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలువడం జరిగింది. మొత్తం పనులు: (22), అంచనావిలువ: రూ.137.50 లక్షలు, బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది, సమయం: 19-06-2023న సా. 4.00 గం. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది, సమయం: 22-06-2023న సా. 4.00 గం. ఇతర వివరముల కొరకు **www.tender.telangana.gov.in** వెబ్‌సైట్‌ను సంప్రదించగలరు. సిరిసిల్ల పట్టణానికి మంచి నీటి సరఫరా చేయు 8.35 MLD సామర్థ్యం గల రగుడు ఫిల్టర్ బెడ్ ఒక సంవత్సర కాలం నిర్వహణ కొరకు అవసరమగు తాత్కాలిక వర్కర్ల యొక్క నెలవారీ జీతం మరియు సిటిబస్ కెమికల్స్ క్లోరిన్ గ్యాస్, ఆలం, యాక్టివ్ కార్బన్ మొదలగునవి యొక్క రేట్లు తేది: 22-06-2023 రోజున సా. 4.00 గంటల వరకు మీ యొక్క కోడ్ చేసిన రేట్లు సిల్డ్ కొటేషన్లు ఇంజినీరింగ్ విభాగం, సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయం యందు సమర్పించగలరు.

DIPR RO No.3364-PP/CL/Advt/1/2023-24, Dt:19-06-2023 — సం/- కమిషనర్, పురపాలక సంఘం, సిరిసిల్ల

పురపాలక సంఘ కార్యాలయము, నిర్మల్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నోటిఫికేషన్ నం. MCN/ME/E1/CTN-01/PP/2023-24 — తేది: 02-05-2023

నిధులు: పట్టణ ప్రగతి/MGF/SMG/15th FC, **పనుల సంఖ్య:** 17, **అంచనా వ్యయం మొత్తం:** రూ. 78.80 లక్షలు. **ఈవెంట్స్:** ప్రారంభ తేది: 19-06-2023 ఉదయం 11.00 గంటల నుండి. చివరి తేది: 26-06-2023 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. **నోట్:** తదుపరి వివరములకు కమిషనర్, పురపాలక సంఘం, నిర్మల్ యందు సంప్రదించగలరు (లేదా) **https://tender.telangana.gov.in** వెబ్‌సైట్‌లో చూడగలరు.

DIPR RO No.742-DP/CL/Advt/1/2023-24, Dt:19-06-2023 — సం/- కమిషనర్, పురపాలక సంఘం, నిర్మల్



హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మహారాష్ట్ర బీజేపీ, ఎన్సీపీ నాయకులు. చిత్రంలో నాయకుడు మాణిక్ కదం

'మహా' బీజేపీ, ఎన్సీపీకి షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన ఇరుపార్టీల జిల్లా కార్యదర్శులు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలోని బీజేపీ, ఎన్సీపీలకు ఆ పార్టీలకు చెందిన కీలక నేతలు షాక్ ఇచ్చారు. ఇరుపార్టీలకు చెందిన కార్యదర్శులు బీఆర్ఎస్‌లో చేరారు. దేశాభ్యున్నతే లక్ష్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ విస్తరణ విజయవంతంగా సాగుతున్నది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ దార్శనికతే దేశానికి తక్షణావసరం అని భావించిన అనేక పార్టీలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి నిజమైన దేశ ప్రగతి పట్ల తమ వైఖరిని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బీడ్ జిల్లా బీజేపీ కార్యదర్శి మయూరి ఖేద్కర్, ఔరంగాబాద్ జిల్లా ఎన్సీపీ కార్యదర్శి సతీశ్ బచాటే, పూణె విధానసభ మనసే హడప్సర్ అధ్యక్షుడు చంద్రకాంత్ సిమ్లా, పూణె మనసే యువక్ అఘాడికి చెందిన కల్యాణ్‌కుమార్, మనసేకు చెందిన చిరంజీవి రాంరావ్, జై భగవాన్ మహాసంఘ్ యువ తాలూకా అధ్యక్షుడు పరమేశ్వర్ కేదార్, సర్పంచ్‌లు మహాదేవ్ జవహరే, శరద్‌సిర్సాత్, సంజయ్ కేదార్, గణేశ్ జయభాయే, భగవాన్ జయభాయే, విష్ణుసనప్, సంతోష్ బడే, అర్బాజ్ షేక్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు మాణిక కదమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాళ్ల అర్హతల్లో మార్పులు

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): వృత్తివిద్యాకాలేజీల్లో ప్రిన్సిపాళ్లు, డైరెక్టర్ల నియామక అర్హతల్లో అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) పలు మార్పులు చేసింది. నిపుణుల కమిటీతో చర్చల అనంతరం డ్రాఫ్ట్ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇద్దరు పీహెచ్‌డీ విద్యార్థులకు సూపర్‌వైజర్‌గా వ్యవహరించినవారే ప్రిన్సిపాల్/డైరెక్టర్‌గా ఉండాలన్న నిబంధన నుంచి కాస్త సడలింపు ఇచ్చారు. సూపర్‌వైజర్‌గా వ్యవహరించని పక్షంలో 8 రిసెర్చ్ పబ్లికేషన్లు లేదా 2 పేటెంట్లు, నాలుగు పుస్తకాలు రచించినవారు, ఎస్ఎంఎస్ఈ యూనిట్, స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ సహా వ్యవస్థాపకులుగా వ్యవహరించి ఉండాలని పేర్కొన్నది. డ్రాఫ్ట్ మార్గదర్శకాలపై 15 రోజుల్లో సూచనలు, సలహాలు ఇవ్వాలని ఏఐసీటీఈ సభ్య కార్యదర్శి రాజీవ్‌కుమార్ సూచించారు. ఈ నిబంధన ఆహ్వానించదగిన పరిణామమని తెలంగాణ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణా రెడ్డి అభిప్రాయపడ్డారు.

'స్కూళ్లలో వసతులు భేష్'

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : సర్కార్ బడుల్లో వసతులు అభినందనీయమని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య, ప్రధానకార్యదర్శి భిక్షంగౌడ్ కొనియాడారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం సంకల్పించడం హర్షించదగ్గ విషయమని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే అధికంగా గురుకులాలు స్థాపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.

2.73% డీఏ పెంపు

> మూడోపేజీ తరువాయి...

పెరుగనున్నది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు డీఏ పెంచిందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

ఉద్యోగ సంఘాల హర్షం

డీఏ పెంపు పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. ఆర్థికంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న తరుణంలోనూ ఉద్యోగుల పట్ల ఆదరాభిమానాలు చూపుతూ సీఎం కేసీఆర్ ఉద్యోగులకు 2.73% కరువు భత్యం పెంచడం హర్షణీయమని టీజీవో అధ్యక్షురాలు మమత, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. 2022 జనవరి 1 నుంచి అమలుచేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు మంత్రి హరీశ్‌రావు, సీఎస్ శాంతికుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

22న డబుల్ ఇండ్ల పండగ

- సిద్ధమైన కొల్లూరు టౌన్‌షిప్
- పంపిణీకి రెడీగా 15,660 ఇండ్లు
- 22న ప్రారంభించనున్న కేసీఆర్

కొల్లూరు డబుల్ బెడ్‌రూం ఇండ్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో ఇండ్ల పండుగకు ముహూర్తం సిద్ధమైంది. కొల్లూరులో నిర్మించిన 15,660 డబుల్ బెడ్రూం ఇండ్లను 22న ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని కొల్లూరులో రూ.1354.59 కోట్లతో ఎస్ ప్లస్ 9, ఎస్10, ఏ ప్లస్ 11 అంతస్తుల్లో 15,660 ఇండ్లను అత్యున్నత ప్రమాణాలతో ఆదర్శ టౌన్‌షిప్‌గా ప్రభుత్వం నిర్మించింది. మొత్తం 145.50 ఎకరాల్లో నిర్మించిన ఈ టౌన్‌షిప్‌లోని ఒక్కో ఇంటి విస్తీర్ణం 580 చదరపు అడుగులు. 117 బ్లాకుల్లో నిర్మించగా మౌలిక వసతుల కల్పనతో కలిపి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 8.65 లక్షలు ఖర్చు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి 30,412 మంది లబ్ధి పొందనున్నారు. మొత్తం 7,09,718 దరఖాస్తులను పరిశీలించిన జీహెచ్ఎంసీ 3,54,967 దరఖాస్తులను సరైనవిగా తేల్చింది. దరఖాస్తు చేశాక వేరే ఊళ్లకు వెళ్లిపోయిన వారు, ఇచ్చిన ఫోన్ నంబర్లు పనిచేయని వారి దరఖాస్తులను పక్కనపెట్టింది.

సర్కారు బడుల్లో సీట్లు ఫుల్

తెలంగాణ చౌక్(సిరిసిల్ల)/జన్నారం, జూన్ 19: సర్కారు బడుల్లో అడ్మిషన్లు ఫుల్ అవుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో నిండిపోతున్నాయి. కొన్ని చోట్ల ఓవర్ అడ్మిషన్లు అవుతున్నాయి. రాజన్న సిరిసిల్లలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం కొత్తగా 250 మందికిపైగా చేరడంతో మొత్తం సంఖ్య వెయ్యికి చేరనున్నది. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో పాఠశాలలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా అడ్మిషన్లు పొందిన వారిలో 110 మంది ప్రైవేట్ నుంచి రావడంతో పాఠశాల హెచ్ఎం నాగుల భాగ్యరేఖ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పొనకల్ సర్కారు బడిలో అడ్మిషన్లు ఫుల్

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నో అడ్మిషన్ బోర్డు తగిలించారు. 150 మందికి అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉండగా, 210 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించినట్టు హెచ్ఎం జాజాల శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే 60 మంది విద్యార్థులు ఎక్కువగా ఉన్నందున కొత్త అడ్మిషన్లను నిలిపివేశారు.

పొనకల్ పాఠశాలలో అడ్మిషన్స్ క్లోజ్ అని పెట్టిన బోర్డు

జీవ వ్యర్థాలతో బయో గ్యాస్ ఉత్పత్తి

- దేశంలోనే తొలిసారి సిద్దిపేటలో..
- ఐఐసీటీ సహకారంతో ఏర్పాటు

అందుబాటులోకి వచ్చిన బయో గ్యాస్ ప్లాంట్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): మాంసం దుకాణాల నుంచి వచ్చే జీవ వ్యర్థాలు, చెత్తతో బయోగ్యాస్, బయో మాన్యూర్‌ను ఉత్పత్తి చేసే మరో ప్లాంట్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సంస్థ అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే హైదరాబాద్‌లోని ఓల్డ్ బోయిన్‌పల్లి, గుడిమల్కాపూర్ మార్కెట్లలో రెండు ప్లాంట్ల ఏర్పాటుకు టెక్నాలజీని అందించిన ఈ సంస్థ.. తాజాగా సిద్దిపేటలో జీరో సెకండరీ వేస్టేజ్, బయో మీథేన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించింది. స్లాటర్ హౌస్‌లో బయో గ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం దేశంలో ఇదే తొలిసారి అని, ఈ ప్లాంట్ ద్వారా రోజూ దాదాపు 500 కిలోల తడి చెత్త, 40 క్యూబిక్ మీటర్ల ద్రవరూప వ్యర్థాలతో బయో మీథేన్ గ్యాస్‌ను ఉత్పత్తి చేసే వీలున్నదని ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ గంగాగ్నిరావు తెలిపారు. ఐఐసీటీ టెక్నాలజీతో సెకండరీ వేస్టేజ్‌కి ఆస్కారం ఉండదు. పేటెంట్ హక్కులను కలిగిన ఈ సాంకేతికతతో అపార్టుమెంట్లు, రెసిడెన్షియల్ కాలనీలు, హోటళ్లు, క్యాంటీన్లు సహా ఆహార వ్యర్థాలు వచ్చే అన్ని ప్రాంతాల్లో తక్కువ స్థలంలోనే బయో గ్యాస్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. అందుకు అవసరమయ్యే మెషినరీ తయారీ బాధ్యతలను ఇతర కంపెనీలకు ఐఐసీటీ అందజేస్తున్నది.

ఆర్బీఐ గవర్నర్‌కు నోటీసులు

- జూలై 7లోగా వివరణ ఇవ్వాలి
- కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు

హైదరాబాద్, జూన్ 19(నమస్తే తెలంగాణ): కోర్టు ధిక్కరణ కేసులో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్ బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్‌కు హైకోర్టు నోటీసులు జారీచేసింది. గత ఏప్రిల్ 24న జారీ చేసిన కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదంటూ ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ షేర్ హోల్డర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ కోర్టుధిక్కరణ వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి సోమవారం విచారణ చేపట్టారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో జూలై 7లోగా వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో బ్యాంక్ జారీచేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ షేర్ హోల్డర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బ్యాంకు నిధులు దుర్వినియోగం అయ్యాయని చెప్పింది. దీనిపై అప్పట్లో స్పందించిన హైకోర్టు బ్యాంకు వినియోగదారుల రక్షణ కోసం బ్యాంకు రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని ఆర్‌బీఐని ఆదేశించింది. ఇప్పటి వరకు అధికారిని నియమించకపోవటంతో అసోసియేషన్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను అమలు చేయలేదని, ఇది కోర్టు ధిక్కారంగా పరిగణించి అధికారులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టును కోరింది. తదుపరి విచారణను కోర్టు జూలై 7కి వాయిదా వేసింది.

బీసీలకు కేంద్రం తీరని ద్రోహం

- జాతీయ బీసీ కమిషన్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి
- బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): దేశంలోని బీసీలకు జాతీయ బీసీ కమిషన్ తీరని అన్యాయం చేస్తున్నదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా 80 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలన్న నిర్ణయాన్ని సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు. కేంద్ర నిర్ణయం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర జాబితాలో ఉండి, కేంద్ర జాబితాలో లేని కులాలను కలిపితే ఎవరికీ, ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ, అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో కలపడం సమంజసం కాదని వివరించారు. అదే జరిగితే బీసీల ఆగ్రహాన్ని కేంద్రం త్వరలోనే చూస్తుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా బీసీలకు ఎలాంటి పథకాలు అమలులో లేవని, 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలకు కేవలం రూ.2 వేల కోట్లు కేటాయించడం బీసీలపై కేంద్రానికి ఉన్న చిన్నచూపునకు నిదర్శనమని మండిపడ్డారు. ఇకనైనా జాతీయ కమిషన్ తన నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

టీఎస్‌పీఎస్సీ కేసులో ముగిసిన ఖాలీద్ కస్టడీ

నాంపల్లి కోర్టులు, జూన్ 19 (నమస్తే తెలంగాణ): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో మహ్మద్ ఖాలీద్‌కు మూడు రోజుల సిట్ కస్టడీ సోమవారం ముగిసింది. నిందితుడిని సిట్ అధికారులు 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చారు. మెజిస్ట్రేట్ జీ ఈశ్వరయ్య 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడు రమేశ్ (ఏఈ)తో కలిసి ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో భాగస్వామ్యుడైనందున ఖాలీద్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. పశికంటి రోహిత్‌కుమార్, లోకిని సతీశ్‌కుమార్ తరపున వేసిన బెయిల్ పిటిషన్లకు పీపీ కౌంటర్ దా